తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
31 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :



# రేషన్ డీలర్ల కన్నెర

**రేపటి నుంచి దుకాణాల బంద్**

**ఐదు నెలల కమీషన్ చెల్లించాలని డిమాండ్**

**రూ.125 కోట్ల బకాయిలు పెండింగ్**

**మరుగున పడ్డ గౌరవ వేతనం హామీ**



**వనపర్తి, ఆగష్టు 30 (జనంసాక్షి):** రేషన్ డీలర్లు పోరుబాట పట్టారు. తమకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో జాప్యం చేస్తున్నారని రేషన్ షాపుల డీలర్లు తెలంగాణ తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి చౌకధర దుకాణాలను బంద్ చేయనున్నట్లు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. బకాయిలు చెల్లిస్తేనే రేషన్ పంపిణీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అందుకే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి చౌకధర దుకాణాలను బంద్ చేయనున్నట్లు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు చేస్తామని హెచ్చరిస్తున్నారు. కమీషన్ బకాయిల కోసం కాంగ్రెస్ సర్కారుకు ఎంత మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోవడంతో రోడ్డెక్కుతున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు. వచ్చే నెల నుంచి బియ్యం పంపిణీ చేయబోమని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రేషన్ డీలర్లు పౌరసరఫరాల భవన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల బంద్ ప్రకటన చేశారు. దీంతోపాటు ఆందోళనకు సంబంధించి కార్యాచరణను వెల్లడించారు. సర్కారు మొండికేస్తే వచ్చే సెప్టెంబర్ నెల 4వ తేదీన అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు, సివిల్‌సప్లయ్ అధికారులకు ఇప్పటికే వినతిపత్రాలు ఇచ్చారు.

**పెండింగ్‌లో ఐదు నెలల బకాయిలు**

రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీకి సంబంధి ంచిన ఐదు నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు వారికి కమీషన్ చెల్లించలేదు. జూన్‌లో ఒకే సారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన కమీషన్ చెల్లించలేదు. ఇక అంతకు ముందు ఏప్రిల్, మే నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి నెల సుమారు రూ. 25 కోట్ల చొప్పున ఐదు నెలలకు గాను రూ. 125 కోట్ల కమీషన్ బకాయిలు చెల్లించాల్సి ఉంది.

**గౌరవ వేతనం మాటెక్కడ**

**- ఎం శివరాములు, అధ్యక్షుడుపాన్ గల్ మండల డీలర్ల సంఘం**

క్వింటాలు రేషన్ డీలర్లకు కమీషన్ తో పాటు గౌరవ వేతనం ఇస్తామని కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాలేదు. కొన్ని దశాబ్దాలుగా డీలర్లుగా కొనసాగుతున్నా ము. ఐదు నెలల కమీషన్ బకాయి ఉంది. బియ్యం రేషన్ షాపుల్లో అన్‌లోడ్ చేసుకోవడానికి క్వింటాలుకు రూ.14ల ప్రకారం సొంతంగా చెల్లిస్తున్నాము. సన్న బియ్యం ఇస్తున్న నేపథ్యంలో షాపుల్లో దొడ్డు బియ్యం పాత స్టాకు పేరుకుపోయింది. వాటిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. కమీ షన్, గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలి.



# అప్రమత్తం.. ప్రమాదాలు జరగవద్దు

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**పాపన్నపేట,ఆగస్టు 30 (జనంసాక్షి):** మెదక్ జిల్లా ఏడుపాయలలో వరద నీటి ప్రవాహ ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పోలీసు సిబ్బంది కీ ఆదేశించారు. శనివారం వనదుర్గా ప్రాజెక్ట్,వంతెన,వనదుర్గమ్మ ఆలయ పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. నది ప్రాంతం వైపు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ,పోలీస్,దేవాదాయ శాఖ సిబ్బంది కీ సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుండి భారీగా నీరు దిగువకు వదులుతున్న తరుణంలో మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,శ్యామ్ ఉన్నారు.

# నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్**




**మిడ్జిల్ ఆగస్టు 30(జనం సాక్షి)** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యత మైన విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉపాధ్యాయురాలి పదవి విరమణ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో అస్తవ్యస్తంగా మారిన విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి

# యూరియా కోసం రోడెక్కిన రైతులు



# అకాల వర్షాలు రైతన్నకు తీవ్ర ఇబ్బందులు



**నాగలిగిద్ద, ఆగస్టు 30 (జనం సాక్షి)** ఇటీవల కురిసిన అకాల వర్షాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. భారీ వర్షాల కారణంగా పొలాలు నీటమునిగిపోయి, కష్టార్జిత ధనంతో వేసుకున్న పంటలు దెబ్బతిన్నాయి. జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన రైతు వల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ఒకే పంటపైనే జీవనం ఆధారపడి ఉంది. కానీ వర్షాలు ముంచెత్తడంతో పత్తి, కందులు, పెసర్లు నాశనం అయ్యాయి. ఇప్పుడు అప్పులు ఎలా తీర్చుకోవాలో తెలియడం లేదు. ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలి" అని కన్నీటి పర్యంతం అయ్యారు. నారాయణఖేడ్ లోని సత్యనారాయణ స్వామి టెంపుల్ వద్ద పత్తి పంట నీట మునగడంతో కన్నీరు మున్నీరయ్యారు. రైతు నర్వ కృష్ణ మాట్లాడుతూ మండలంలో పత్తి, కందులు, పెసర్లు ప్రధానంగా పండించే పంటలు. అయితే అధిక వర్షాల కారణంగా ఎక్కువ శాతం పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాన్ని వేడుకుంటున్న రైతులు ప్రస్తుతం రైతులు తమ పంట నష్టాన్ని అధికార యంత్రాంగం అంచనా వేసి, తక్షణం నష్టపరిహారం అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి : కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఎల్లవే ళలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకాంక్షించారు. నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో గణేశ పూజలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్,అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిశిలావాసుడికి భక్తుల పూజలు




**మల్దకల్ ఆగస్టు 30 (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు,వాల్మీకి పూజారులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయం తరపున భక్తులకు అన్నదానాన్ని పూజలు నిర్వహించే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి,పట్వారి అరవిందరావు,దేవాలయ సిబ్బంది,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్

**రాజాపూర్, ఆగస్టు 30(జనంసాక్షి)**



మండల పరిధిలో ని రంగారెడ్డి గూడ గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ యంత్రంతో వీదివీదిలో పిచికారీ చేసిన పంచాయతీ సిబ్బంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పారిశుద్యం లోపించి, పిచ్చి మొక్కులు, గడ్డి ఎక్కువగా పెరగడంతో దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త గా ఈ దోమల మందు పిచికారీ చేయడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కమిషనర్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట మున్సిపల్ కమిషనర్ నర్సయ్యను శనివారం బిజెపి నాయకులు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు ఉన్నా యని ప్రధానంగా గణేష్ ఉత్సవాల సందర్భంగా పారిశుద్ధ్యం,వీధి దీపాలు, రోడ్ల మరమ్మతుపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోశల్ వినోద్,హిరణ్య గర్భస్వామి, మోగులప్ప తదితరులు పాల్గొన్నారు.



# అనాధ చిన్నారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ వద్ద గల బాలసదనం( అనాథ ఆశ్రమం) చిన్నారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేశారు. సదనంలోని మొత్తం 48 మంది అనాథ చిన్నారులకు కలెక్టర్ తన నిధులతో స్పోర్ట్స్ డ్రెస్ లను, (చెస్,క్యారమ్, షటిల్, రింగ్ బాల్) ఆట వస్తువులను స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్‌తో కలిసి పంపిణీ చేశారు. స్పో ర్ట్స్ బూట్లను కూడా తెప్పిం చాలని నిర్వాహకు లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ముచ్చ టించారు. బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చదువుతో పాటు ఆసక్తి ఉన్న ఆటలు ఆడాలని చెప్పారు. సదనంలో భోజనం బాగా ఉంటుందా లేదా అని ఆ చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు కరాటే శిక్షణ ఇప్పించాలని, కూచి పూడి నృత్యం నేర్పించాలని డీసీపీఓ కరిష్మాను ఆదేశించారు. అనంతరం సదనం పక్క నే ఉన్న వయోవృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు వృద్ధులకు చీరలను పంపిణీ చేసిన కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో భోజనం ఎలా ఉంటుందని, ఏమైనా ఇబ్బం దులు ఉంటే తనకు చెప్పా లని కోరగా తమకు అన్ని వసతులతో పాటు మంచి భోజనం ఇస్తున్నారని వృద్ధు లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాల సదనం, వయో వృద్ధుల ఆశ్రమ నిర్వాహ కులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత




**మల్దకల్ ఆగస్టు 30(జనంసాక్షి) :** మండల పరిధిలోని అమరవాయి గ్రామంలోని శనివారమువినాయక చవితి సందర్భంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో కొలువు దీరిన బాలగణేశుడు ఆశీస్సులతో విద్యార్థులకు వినాయక విజయోత్సవం గురించి వ్యాసరచన, వినాయక స్వామి చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లోగెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అమరవాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నరేష్ టీచర్లు, వినాయక కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బహుమతులు ప్రధానం చేశారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**బిజినపల్లి ఆగస్టు 30 జనం సాక్షి** మండలం, పాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటా నమస్ కళాశాలలో తెలుగు, సంస్కృతం విభాగంలో అతిథి అధ్యాపక పోస్టుల కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తుల ను సెప్టెంబర్ 1 సోమవారం కళాశాలలో సమర్పించాలని, దరఖాస్తుతో పాటు ఒక జత జిరాక్సు పత్రాలను అందజేయాలని కోరారు. పీజీలో 55 శాతం మార్కులు సాధించినవారు అర్హులని తెలిపారు. నెట్, సెట్ లేదా పిహెచ్‌డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం



**మల్దకల్ ఆగస్టు 30(జనంసాక్షి)** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారము అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఓటర్ జాబితాలో ఉన్నటువంటి ఓటు లోపల గురించి స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా సవరణ గురించి చర్చించడం జరిగింది. తాజాగా వచ్చినటువంటి ఓటర్ జాబితాలో మరణించిన వారి పేర్లనువెంటనే తొలగిచాలని ఒకే కుటుంబసభ్యుల యొక్క పేర్లు వేరువేరు వార్డులో ఉన్నాయని, ఉదాహరణకు భార్య ఒక వార్డులో ఉంటే భర్త మరో వార్డులో ఉన్నారని వారిని సరిచేసి కుటుంబంలో ఉన్నటు వంటి ఒకే పేర్లను ఒకే వార్డులో ఉంచాలని ఎంపీడీవో కి నేతలు విన్నవించారు. ఈ కార్యక్ర మంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తిరుపతిరెడ్డి, బంగి గోవిందు, వీరేష్ గౌడ్,సురేందర్ బాబు, లక్ష్మీ నారాయణ,ఎంపీఓ రాజశేఖర్, సూపర్డెంట్ పెద్ద నరసన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై బాధ్యత లేదా ?

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే గద్దె దిగాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (ఎమ్మెల్యే అభ్యర్థి) బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు యూరియా కోసం గోస పడుతుంటే రైతులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ దౌర్జన్య పాలనకు నిదర్శనమన్నారు. రైతులు కనీసం యూరియా సరఫరా చేయడం చేతగాని మీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నదా? అంటూ ప్రశ్నించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతుంటే జలాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే నిద్ర పోతున్నరా అంటూ ద్వజమెత్తారు. ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా,రైతు సమస్యలు పట్టవా అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజా పాలన పేరుతో గ్యారంటీ లేని పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులు తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ మండల నాయకులు నర్సిములు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ చెరువులోనే నిమజ్జనం



**నాగర్ కర్నూల్ ఆగస్టు 30(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాల నిర్వాహకులు శనివారం రోజు రూబీ గార్డెన్ లో సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు నిమర్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు పట్ల జాగ్రత్తగా ఉండి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సమావేశంలో మాట్లాడారు. నాగర్ కర్నూల్ చెరువులోనే నాగర్కర్నూల్ వినాయకులను నిమర్జనం చేయాలని గతంలో నాగర్ కర్నూల్ పట్టణంలో గణేష్ ఉత్సవాలు మొదలైనప్పటి నుండి నాగర్ కర్నూల్ కేసరీ సముద్రం చెరువులోనే నిమర్జనం కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చేవారు. ట్యాంక్ బండ్ నిర్మాణంలో భాగంగా ఈ నిమజ్జన కార్యక్రమాన్ని నాగనూల్ చెరువులో ఏర్పాటు చేశారు. నాగనూల్ చెరువులో నిమర్జనానికి సంబంధించి ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రధాన రహదారి నుండి కిలోమీటర్ లోపలికి వెళ్లాలి అలాగే బురుదా, పాములు ఎక్కువగా ఉంటాయని చీకట్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నిర్వాహకులు గుర్తు చేశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నాగర్ కర్నూల్ వినాయకులు నాగర్ కర్నూల్ చెరువులోనే నిమర్జనం చేసేలా ఏర్పాట్లు చేయాలని గతంలోని నాగర్ కర్నూల్ ఆర్డీవో, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం ఇచ్చారని తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ గణేష్ మండపాల నిర్వాహకులు సెప్టెంబర్ 4వ తేదీన 9వ రోజు నిమర్జనం కార్యక్రమం ఉంటుందని. ఈ నిమజ్జన కార్యక్రమం నాగర్ కర్నూల్ చెరువులోనే నిమర్జనం నిర్వహించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సోమవారం 5 రోజులలో చేసేవారు కూడా నాగర్ కర్నూల్ చెరువులోనే చేస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పట్టణ వినాయక మండప నిర్వాహకులు అందరూ పాల్గొన్నారు.

## తిలక్ యూత్ ఆధ్వర్యంలో గణపతి హెూమం



**భూత్పూర్, ఆగస్ట్ 30 (జనంసాక్షి):** పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో తిలక్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండపం దగ్గర శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా కాలనీలో గణపతిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశామని యూత్ సభ్యులు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో విరజిల్లాలని కోరుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా మంజునాథ అర్చకులు చేత శ్రీ లక్ష్మీ గణపతి హెూమం జరిపించడం జరిగిందని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రభాకర్, సురేష్ యాదవ్, జైదు శ్రీను, శివ శంకర్, నర్సింహులు, చంద్రశేఖర్, వినయ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.సి.ఎస్.సెక్రటరీపై కలెక్టర్ డైరెక్టర్లు ఫిర్యాదు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 30 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సెక్రెటరీ తీర్మాణ రికార్డులో ఖాళీ పత్రాలపై కమిటీ సభ్యుల చేత సంతకాలు తీసుకుంటున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్లు రాఘవ గౌడ్, వెంకటేష్ జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. ధరూరు ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి, డైరెక్టర్లతో సెక్రెటరీ తీర్మాణ రికార్డులో ఎలాంటి తీర్మాణాన్ని వ్రాయకుండా ఖాళీ పేపర్లపై సంతకాలు తీసుకుంటున్నారనీ, ఏదైనా తీర్మాణ సమాచారం రాసుకోని డైరెక్టర్లపై నెట్టివేసే అవకాశం ఉందనీ ,ఈ విషయాన్ని సెక్రెటరీని నిలదీయగా అత్యవసర సమయాల్లో దీనితో చాలా పని ఉంటుందని, అందుకే సంతకాలను తీసుకుంటునంటూ బదులు ఇస్తున్నాడనీ ,ఆ అధికారి అక్రమాలకు పాల్పడే ఆస్కారం ఉంటుందనీ, అయినప్పటికి ఆ అధికారి తీరు మారట్లేదనీ, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరగా స్పందించిన కలెక్టర్ దీనిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా ఏ పని చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపినట్లు వారు తెలిపారు.



## విఘ్నేశ్వరుడికి ఫోటోగ్రాఫర్ రంజాన్ ప్రత్యేక పూజలు

**- రంజాన్ కుటుంబ సభ్యులతో భక్తులకు అన్నదానం**

**మహమ్మదాబాద్ ఆగస్టు 30 (జనంసాక్షి) :** భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి ప్రత్యక్ష పూజలు శనివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిసించిన గణపయ్యకు ఫోటోగ్రాఫర్ రంజాన్‌అలీ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 3లేదా 5 లేదా 9 లేదా 11రోజులలో గణనాధుని నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. గ్రామస్తులు అంత కలిసి భజనలతో ఆటపాటలతో తీరక రీతిలో గణపయ్యకు ప్రత్యేక పూజలు చేస్తారు. గణనాధుడి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదనం కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## 10న విద్యార్థుల వ్యాసరచన పోటీలకు వినతి పత్రం అందజేత

**- సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 30(జనంసాక్షి):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు 2025 పురస్కరించుకొని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ వారు సెప్టెంబర్ 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వ్యాసరచనకు సంబంధించిన వినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మరియు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి జి వెంకటరమణ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు గుబ్బ శంకరయ్య జిల్లా విద్యా విభాగం సమన్వయకర్త మంద రమేష్, పి.రాజశేఖర్ రావు, వెంకట్ శెట్టి, నాగర్ కర్నూల్ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, సాయి సభ్యులు బిల్లకంటి మధు, విజయభాస్కర్, గంధం భాస్కర్, గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డిసిసి ఉపాధ్యక్షుడు కంచుపాడు రామయ్య ఆచారి

**మానవపాడు, ఆగస్టు 30 (జనం సాక్షి) :** హైదరాబాద్ రవీంద్ర భారతి అడిటోరియంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారము మర్యాదపూర్వకంగా కలిసిన అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని కంచుపాడు గ్రామ రోడ్డును వేసేందుకు వినతి పత్రంను సురవరం సుధాకర్ రెడ్డి సతీమణి విజయలక్ష్మి,చేతుల మీదగా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందచేయడం జరిగిందని జోగులంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు కంచుపాడు రామయ్య చారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో రోడ్ గురించి నిర్ణయం తీసుకుంటాం అని చెప్పడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు కంచుపాడు రామయ్య ఆచారి శనివారం తెలియజేశారు.

## సింగారం పాఠశాలలో మాక్ పోలింగ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** విద్యార్థుల అవగాహన కొరకు నారాయణపేట మండలం సింగారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం బాలసభలో భాగంగా మాదిరి ఎన్నికలు నిర్వహించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎన్నికల నిర్వహణ ఏ రకంగా ఉంటుంది, ఎన్నికల్లో ఎలా పాల్గొంటారని అని, ఓటింగ్ ఎలా ఉంటుందని, మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ బాలాజీ, హాజరయ్యారు. మాదిరి ఎన్నికల్లో ఇద్దరు విద్యార్థులు అభ్యర్థులుగా నామినేషన్ వేయగ వారికి గుర్తులు కేటాయించి, ఎన్నికల ఓటర్ లిస్టు పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల విధానంలో విద్యార్థులే ఓటర్లుగా, పోలింగ్ సిబ్బందిగా, ఎన్నికల అభ్యర్థులుగా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,పిఆర్ఏ మహేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత , గ్రామ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,హన్మంతు, ఉపాధ్యాయులు భాస్కర్, దత్తాత్రేయ, మాణిక్ ప్రభు, భీమప్ప,స్వామి, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ శ్రమ కార్డులు తీసుకోవాలి

**- జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్**

**అచ్చంపేట జనం సాక్షి :** కార్మికులందరూ ఈ శ్రమ కార్లు తీసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. అచ్చంపేట బస్టాండ్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు అసంఘటిత కార్మికులందరూ ఈ శ్రం కార్డులు తీసుకోవాలని దీనివలన ప్రమాదవశాత్తు చనిపోతే 2 లక్షల రూపాయల బీమా, ప్రమాదవశాత్తు గాయపడి కాలు చేయి పనిచేయని క్రమంలో వారికి లక్ష రూపాయలు బీమా ఇవ్వడం జరుగుతుంది కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్ సంస్థ సంస్థ టీ జయ ప్రకాష్, కోనేరు సంస్థ ఎండి జాకీర్, సిఎస్సి అజయ్ కుమార్, రామ్ రహీం, ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.



# వెల్దండ జెడ్పీటిసి స్థానాన్ని ఎస్టీలకు కేటాయించాలి

- గిరిజన నాయకులు - బాణావత్ శంకర్ నాయక్



**వెల్దండ ఆగస్టు 30 (జనంసాక్షి) :** సెప్టెంబర్ నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో వెల్దండ జెడ్పీటిసి స్థానాన్ని ఎస్టీలకు కేటాయించాలని శనివారం గిరిజన నాయకులు బాణావత్ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఇంతకు ముందు గత 20 సంవత్సరాల క్రితం ఒకే ఒక్కసారి ఎస్టీల కు వెల్దండ జెడ్పీటిసి స్థానాన్ని కేటాయించారని అన్నారు. మళ్ళీ ఎప్పుడూ రాలేదని అన్నారు.వెల్దండ మండ లంలో అత్యధిక గిరిజన తండాలు గిరిజన ప్రజలు ఉన్నారని, ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పీటిసి స్థానాన్ని ఎస్టిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఏదుల మండలంలో ఓటర్ జాబితాలో విభజన సవరణ చేయాలి

- ఏదుల మండల బిఆర్ఎస్ నాయకులు ఎం. రమేష్




**రేవల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి)** ఏదుల మండలంలోని అన్ని గ్రామాలలో ఓటరు తుది జాబితాలో విభజన సవరణ చేయాలని ఏదుల మండల బీఆర్ఎస్ నాయకులు ఏదుల మండల ఎంపీడీవో రఘు రాములుకు వినతి పత్రం అందజేశారు. ఓటర్ జాబితాలో ఒకే కుటుంబంలో గల వ్యక్తులను ఒకే వార్డులో చేర్చాలన్నారు ఓటర్ జాబితాలో భార్య పేరు మాత్రమే ఉన్నాయని భర్త పేర్లు లేవని అదేవిధంగా తండ్రి పేర్లు, సరిగా లేవని అన్నారు. చనిపోయిన వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించాలన్నారు. కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి ఓటర్ జాబితాలో చేర్చాలని గ్రామంతో సంబంధంలేని గ్రామంతో సంబంధం లేని వాళ్ళు పేర్లు తొలగించాలని, ఒకరి పేరుపై ఉన్న డబల్ ఓట్లను తొలగించాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు యం. రమేష్, సీనియర్ నాయకులు అబ్దుల్ మహ్మద్, చెన్నారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి.అబ్దుల్లా, తుర్కదిన్నె గ్రామ నాయకులు వీరపాగ అశోక్, గొల్లపల్లి గ్రామ నాయకులు బంకల వినోద్ కుమార్, కే ఉపన్న, కె శేషయ్య పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు దగ్గర ధర్నా చేపట్టిన రైతులు

**అమరచింత, జనం సాక్షి**

మండల కేంద్రంలోని శనివారం యూనియన్ బ్యాంకు దగ్గర రైతులు పంట రుణాలు చెల్లింపుల విషయంలో బ్యాంకు అధికారులు ఋణము వడ్డీ కట్టాలని రైతులకు తెలిపారు, ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు కే రాజన్న రైతులతో కలిసి బ్యాంకు దగ్గర ధర్నా చేపట్టారు, రైతుల నుండి నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకు దగ్గర దళారీల ప్రమేయంతో రుణాలు వసులు తో కొనసాగుతున్నాయి. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది బ్యాంకు పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ విధంగా కొనసాగుతుంది బ్యాంకు వారి దృష్టికి తీసుకురాగా ఒకటి రెండు సీజన్లు మాత్రమే వడ్డీతో రెన్యువల్ చేసి తిరిగి పాత విధానాన్ని అవలంబిస్తున్నారంతో దళారీలు బాగా లాభ పడుతున్నారు రైతులు నష్టపోతున్నారు. ఈ సందర్భంగా రైతులకు పంట రుణాలను వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేయాలని రైతులు బ్యాంకు మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుకే రాజన్న ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ఉపాధ్యక్షులు వాసారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మహేంద్ర చారి శంకర్ అన్న కృష్ణవేణి సంజీవరెడ్డి వెంకటేశ్వర రెడ్డి సుధాకర్ రెడ్డి నల్లారెడ్డి బి రాజు ప్రసాద్ పాల్గొన్నారు.



# అన్నదానం ప్రాణకోటికి గొప్పసేవ

ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగి సాయకులకు అన్నప్రసాద పంపిణీ
మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి



**నాగర్ కర్నూల్, ఆగస్టు 30 (జనంసాక్షి):** వినాయక చతుర్థి సంబరాల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం నాడు రోగి వెంట ఉన్న సహాయకులకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం సానకోటికి గొప్ప సేవా కార్యక్రం అని అన్నారు. వైద్యులు నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది సమన్వయంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ సివిల్ సర్జన్ డాక్టర్ రవిశంకర్ నాయక్ ప్రారంభించారు. మొదటగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన మహాగణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. తీర్థ ప్రసాదల పంపిణీ అనంతరం నర్సింగ్ ఆఫీసర్లు సిబ్బంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వెంట ఉన్న సహాయకుల అందరికీ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవి శంకర్ నాయక్, డాక్టర్ పి. పూర్ణిమ, నర్సింగ్ ఆఫీసర్లు ఎం ఆనంద్ కుమార్, ఎం కిరణ్, జానకి దేవి, కవిత, రాధ, కావేరి, సుమలత, విజయ, ఆంజనేయులు, అనిత, కృష్ణవేణి, నాగమణి, అరుణ్ కుమార్, మన్మోహన్ రెడ్డి, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, మెడికో సోషల్ వర్కర్స్ డి.బాలమ్మ, విజయలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జనం

- విగ్రహ దాత రమేష్ రెడ్డికి అభినందనలు తెలిపిన గణేష్ యూత్



**మానవపాడు, ఆగస్టు 30 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని.. చిన్న అందాల పాడు గ్రామంలోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం చేశారు. అంతకుముందు వినాయక విగ్రహానికి మూడు రోజుల పాటు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంత ఘనంగా వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసిన దాత పోడవు రమేష్ రెడ్డి కృషి ఎంతో మరువలేదని గణేష్ యూత్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఈయన దగ్గరుండి అన్ని ఏర్పాట్లు కార్యక్రమాలు చూసుకొని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఊరేగింపు కార్యక్రమంలో యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వేలం పాటలో భాగంగా గ్రామానికి చెందిన చరణ్ రెడ్డి రూ 28,300 రూపాయలకు పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా అన్నదాతలు గా నిర్వహించిన అందలపాడు శ్రీను రెడ్డి, లోకేష్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాకపోకలకు ఇబ్బందిగా మారిన చెట్ల తొలగింపు



**మిడ్జిల్ ఆగస్టు 30(జనం సాక్షి) :** మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామానికి వచ్చిపోయే రహదారులలో వాహనాలకు ఇబ్బందిగా మారిన చెట్లను తొలగించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావలి చెన్నయ్య ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిపోయే బస్సులు ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిన చెట్లను సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీను, నాయకులు రాజు రెడ్డి, నరసింహ, కృష్ణారెడ్డి, లాలూ, రమేష్, ప్రశాంత్, శేఖర్, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, సురేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఉనికి మీ భద్రత కోసం

- జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి):** చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా నేరాల నివారణ సాధ్యమని మహబూబ్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. "ప్రజా భద్రత – పోలీసు బాధ్యత" కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో శాంతి భద్రత కాపాడడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. స్కూళ్లు, కాలేజీలతో పాటు పట్టణాలు, గ్రామాలను కలుపుకుని మారుమూల ప్రాంతాల వరకు పోలీసు సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. "పోలీసుల ఉనికి మీ భద్రత కోసం" అని సిఐ గారు స్పష్టంచేశారు. చట్ట బద్దంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో విడిపోయి వర్గాలుగా గొడవలు పెట్టుకోవడం అభివృద్ధికి ఆటంకమని.. అలాంటి అసాంఘిక శక్తులను అరికట్టడంలో పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. "రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఎప్పటికీ పోలీసు రికార్డుల్లో ఉంటారని – ఇది జీవితం ఉండే మచ్చ" అని విద్యార్థులకు హెచ్చరికలు చేశారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతారని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి మంచి పౌరుడిగా మారి సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మంచి కోసం పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు

**- మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 29(జనం సాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లాలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 2447 గణపతి విగ్రహాల ప్రతిష్టాపన చేయగా.. అత్యధికంగా మహబూబ్ నగర్ రూరల్ పరిధిలో 300 విగ్రహాలు, అత్యల్పంగా మిడ్జిల్ పరిధిలో 88 విగ్రహాలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే నమోదు చేసుకున్న అన్ని వినాయక మండపాలను పోలీసులు జియో-



ట్యాగింగ్ పూర్తి చేశారని, నిమజ్జనంకు అవసరమయ్యే రూట్‌మ్యాప్ ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేసి, స్థానిక పోలీసులు ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. భద్రతలో బాగంగా సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు 24%ఇ%7 కమాండ్ కంట్రోల్ సెంటర్ మానిటరింగ్ ఉంటుందని వెల్లడించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, అపోహలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక బృందం నిఘా ఉంచిందని... అసత్య ప్రచారాలు చేసే వారిపైనా, వాట్సప్ గ్రూప్ యజమానులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో నిమజ్జన సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు.

## వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో పీఈటీలకు సత్కారం



**మక్తల్, ఆగస్టు 30 (జనంసాక్షి)**

వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో క్రీడా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పిఈటిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏ రవికుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వరుసగా ఏడు రోజులపాటు క్రీడా వారోత్సవాలు నిర్వహించిందని అందులో భాగంగా శనివారం మక్తల్ పట్టణంలోనూ వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో క్రీడలను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ, ప్రైవేటు పీఈటీలను శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా క్రీడా పాలసీని తీసుకొచ్చి, మారుమూల పల్లెల్లోని విద్యార్థులను సైతం మెరుగైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటు మక్తల్ నియోజవర్గ కేంద్రంలో సైతం 25 కోట్లతో కనివిని ఎరుగని రీతిలో అన్ని రకాల సదుపాయలతో సరికొత్త హంగులతో స్టేడియం పునర్నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారని, దీంతోపాటు ఉట్కూరు, నర్వ, ఆత్మకూరు, అమరచింతలో సైతం క్రీడా మైదానాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా మంత్రి వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని అన్నారు. కనివిని ఎరుగని రీతిలో మక్తల్ నియోజకవర్గం ను క్రీడా హబ్ గా ఏర్పాటు చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కంకణం కట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంఈఓ అనిల్ గౌడ్, డీఎస్ఓ వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు మొహమ్మద్ నూరుద్దీన్, అస్సాముద్దీన్, ఫయాజ్, అబ్దుల్ రెహమాన్, అఫ్రోజ్, బోయ నరసింహ, అనంపల్లి రమేష్, అశోక్ గౌడ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీలో ఉప్పొంగిన సైడ్ డ్రెయిన్లు

### రోడ్డుపై నాట్లేసి నిరసన తెలిపిన మహిళలు



**వనపర్తి, ఆగస్టు 30 (జనంసాక్షి):** అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ రోడ్లపై నిలిచిన బురదలో నాట్లేసి మహిళలు శనివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ 9వ వార్డులోని పద్మావతి కాలనీ రోడ్లపై గత వారం రోజులుగా సైడ్ డ్రెయిన్లు ఉప్పొంగి బురదమయం కావడంతో మహిళల్లో ఆగ్రహం పెల్లుబికింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు రోజూ తిరిగే రోడ్డు బురదగుంటలుగా మారినా పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఐద్వా మహిళా బృందం ప్రత్యేకంగా వరి నాట్లు వేయడం ద్వారా కాలనీలో నెలకొన్న తీవ్రమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయి లీల మాట్లాడుతూ వర్షాకాలం వానల కారణంగా కాలనీలో రహదారులు పూర్తిగా కర్రేటలుగా మారిపోయి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, మోరి కాలువలు పూర్తిగా చెత్తతో నిండిపోవడం వల్ల దుర్వాసనతో పాటు వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి పక్కనున్న చెట్ల పొదువులు పెరిగి వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఐద్వా నాయకులు తెలిపారు. కాలనీవాసులు సంవత్సరాలుగా సమస్యలు చెబుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజలు ఇంత కష్టాల్లో ఉండి కూడా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తోంది. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నాలు తప్పవని హెచ్చరించారు. కాలనీలో వెంటనే సీసీ రోడ్లు వేయాలని, మోరి కాలువలను పూర్తిగా శుభ్రపరచాలని, రహదారి పక్కన ఉన్న చెట్ల పొదువులను తొలగించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని సాయి లీల స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఐద్వా నాయకత్వానికి మద్దతు తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి ఉమా, లలిత, సుశీల, రమీజా బేగం, పార్వతి ,కమల, అరుణ, వెంకటమ్మ, శారద, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## రాయపురంలో పౌరహక్కుల దినోత్సవం

**గట్టు,ఆగస్టు 30 (జనం సాక్షి)**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిఎస్పి మొగులయ్యా అన్నారు. రాయపురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, ఎస్సై కె.టి. మల్లేష్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంజీర తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస చారి**

**కొల్చారం, జనం సాక్షి :** మంజీరా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస చారి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సింగూరు ప్రాజెక్టు నుండి 60 వేల క్యూసెక్కుల నీరు శనివారం విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన సింగూరు



దిగువ ప్రాంతంలో చెరువులు కుంటలు పొంగి పొర్లుతుండడంతో కొల్చారం మండలం కు వచ్చేసరికి ప్రవాహం 90 వేల క్యూసెక్కులకు చేరుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేశారని దీంతో మంజీరా మండలం గుండా ఉధృతంగా ప్రవహిస్తుంది అన్నారు. దీంతో మండలంలోని మంజీర పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ఉధృతి తగ్గేవరకు తీరం వైపు వెళ్లొద్దని సూచించారు.

## యూరియా కోసం రోడెక్కిన రైతులు

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి)**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో యూరియా కోసం రైతులు రోడెక్కారు. తమకు యూరియా అందించాలంటూ తెలంగాణ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఎక్కడికి వెళ్లిన యూరియా దొరకడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పంట అదును దాటి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు యూరియా ఇప్పించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న 2వ పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పె ప్రయత్నం చేశారు. వ్యవసాయశాఖ అదికారులకు సమాచారం అందించి రైతులకు రోడ్డుమీది నుంచి పక్కకు తీసుకెళ్లారు. అక్కడి చేరుకున్న వ్యవసాయ శాఖ అదికారులు సోమవారం నాడు యూరియా అందించేందుకు చర్యలు తీసుకుంటా మని హామి ఇచ్చారు. అదికారుల హామిని రైతులు నమ్మకపోవడంతో ముందుగా మీకే యూరియా అందించే విధంగా చర్యలు తీసుకుంటానని, అక్కడ ఉన్న రైతులకు ముందస్తు టోకెన్లను జారీ చేశారు. తమను అక్కడి నుంచి పంపించేందుకు ఏదో సాకుతో ముందస్తు టోకన్లు ఇచ్చారు కానీ యూరియా ఎప్పుడు వస్తోందో వాళ్లకే తెలియదనుకుంటూ అసహనం వ్యక్తం చేస్తూ రైతులు నిరసన విరమించారు.





## భక్తులను ఆకట్టుకున్న భారీ మట్టి వినాయకుడు

**- గణేష్ మంటపంలో హనుమాన్ చాలీసా పారాయణం**

**సంగారెడ్డి, ఆగస్టు 30 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణంలోని గడి మైసమ్మ మందిరం ఆవరణలో రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 14పిట్స్ భారీ మట్టి వినాయకుడిని చూడడానికి ప్రజలు భారీగా తరలివస్తున్నారు. గత పది సంవత్సరాలుగా రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ వినాయక మండపం ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకునే విధంగా గణపతి ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం మంటపం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. మంటపం వద్దకు హాజరయ్యే భక్తులకు నిర్వాహకులు నిత్యం తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. భారీ మట్టి వినాయకుడిని దర్శించుకోవడానికి సదాశివపేట పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మట్టి వినాయకుని దర్శించుకుంటున్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

**- టీపీ రాజ్ కుమార్**



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 30 :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుకుదామని టిపి రాజ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు 10 మొక్కలు నాటారు. స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయురాలు నందిని, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శెట్టే యాదగిరి, పాఠశాల విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతితో ఆకునూర్ విద్యార్థుల పూజలు

**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 30 :** విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే విధంగా 'మట్టి గణపతే మహా గణపతి' అనే నినాదంతో మట్టి గణనాథులను తయారు చేసి ఆకునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రార్థన సమయం ముగిసిన తర్వాత ప్రతీ రోజు పూజిస్తున్నారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మేడిచేల్మి అయోధ్య మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ సభ్యులు అందే అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు దాసరి సమ్మయ్య, ఉప్పల ప్రేమ్ కుమార్, సరోజినీ దేవి విద్యార్థులు పాల్గొన్నారు.



## 14న జపాన్ కరాటే బెల్టు టెస్ట్ టోర్నీ

**- కరాటే కోచ్ సెన్సాయి ఎం.ఎస్ పాషా**



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 30 :** తెలంగాణ" కరాటే షో టో ఫెడరేషన్ ఆధ్వర్యంలోసెప్టెంబర్ 14న రాష్ట్రస్థాయి 'బెల్టు టెస్ట్ టోర్నీ' నిర్వహించబోతు న్నట్లు పాషా తెలిపారు. టోర్నీకి కొమ్మూరి ప్రతాపరెడ్డిని కలిసి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ శనివారం కొమ్మూరి నివాసంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరేట్ 'సేవా రత్న అవార్డు గ్రహీత సీనియర్ కరాటే కోచ్ సెన్సాయి ఎం.ఎస్ పాషాను శాలువాతో సన్మానించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి 500 మంది క్రీడాకారులు 100 మంది కరాటే మాస్టర్లు పాల్గొంటారని పాషా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్, సేవ రత్న అవార్డు అందుకున్న పాషాను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కరాటే వైస్ ప్రెసిడెంట్ ఏల్ల దాసు, ఎల్లా గౌడ్, డైరెక్టర్ ప్రభాకర్, జిల్లా జనరల్ సెక్రటరీ చింతల మల్లేశం, నవీన్, నవనీత, శిరీష, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, అందె నాని, దాసరి శ్రీకాంత్, టౌన్ జనరల్ సెక్రటరీ చింతల మల్లేశం, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడేపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, మామిడాల నాగరాజు, ముస్త్యాల యాదగిరి, గూడ రాజిరెడ్డి, బుట్టి బిక్షపతి, సుద్దాల లక్ష్మణ్, మైనార్టీ సెల్ నాయకుడు జహూరద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం



**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (జనం సాక్షి):**

జిల్లాలోని హవేలీ ఘన్పూర్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పరిశీలించిన కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం హవెలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పోచమ్మరాల్ సమీపంలో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన బ్రిడ్జి పరిశీలించారు. అర్మీ బృందం చేపట్టిన చర్యలు పరిశీలించారు. మంజీరా పరివాహక గ్రామం సర్ధనలో పర్యటించారు.

బూర్గుపల్లిలో రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల కాలంలో ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం రక్షణగా ఉంటుందని. ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. వెంట తహసీల్దార్ సింధు రేణుక, డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## అధికారి నిర్లక్ష్యం కారణంగానే యూరియా రావడం లేదు

**వ్యవసాయ అధికారిని నిలదీసిన రైతులు**



**కొల్చారం, జనం సాక్షి :**

కొల్చారం మండలం రంగంపేట సహకార సంఘానికి గత 15 రోజులుగా యూరియా రావడం లేదని రైతులు ఆగ్రహంతో మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై శనివారం గంటసేపు ధర్నా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కొల్చారం మండలంలో యూరియా డిమాండ్ ను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలం చెల్లిందని ఆమె నిర్లక్ష్యం కారణంగానే మండలానికి యూరియా కేటాయింపుల్లో అన్యాయం జరుగుతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం రంగంపేట సహకార సంఘానికి యూరియా ఈరోజు వస్తుంది రేపు వస్తుంది అంటూ గత 15 రోజులుగా రైతులను సహకార సంఘం చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారుల నుండి సరైన సమాధానం లేకపోవడంతో రైతులు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ధర్నా చేస్తున్న రైతుల వద్దకు డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగి రమేష్, కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి, ఏఈఓ రాజశేఖర్ గౌడ్లు చేరుకొని ఆదివారం ఉదయానికి రంగంపేట సహకార సంఘానికి కేటాయించిన ఒక లారీ యూరియా తోపాటు మరోలారి యూరియా అదనంగా వచ్చేట్లు చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

## ప్రమాదవశాత్తూ కుంటలో పడి యువకుడు మృతి



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 30:**

చేర్యాల మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో ప్రమాదవశాత్తూ గ్రామ సమీపంలో ఉన్న కుంటలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎగుర్ల సాయిబాబు (35) శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి మార్గంలో ఉన్న కుంటలో ప్రమాదవశాత్తూ పడినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే చేర్యాల, కొమురవెల్లి పోలీసులు శుక్రవారం రాత్రి వరకు కుంట పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం సిద్ధిపేట జిల్లా కేంద్రం నుంచి రెస్క్యూ టీమ్ సిబ్బంది, స్థానిక యువకుల సహాయంతో యువకుడి శవాన్ని బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని చేర్యాల మార్చురీకి తరలించారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి సిద్దిపేట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ శనివారం ఉదయం వేచరేణి గ్రామంలో సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పరిశీలించారు. జరిగిన ఘటనపై నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సహాయ సహకారం బాధిత కుటుంబానికి విధంగా చూస్తామని తెలిపారు. గాలింపు చర్యలను చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్, చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజు గౌడ్, ఆర్ ఐ రాజేందర్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# జాతీయ స్థాయి కథల పోటీలో రాజగోపాలపేట విద్యార్థుల ప్రతిభ

## బహుమతుల గెలుచుకున్న ఇద్దరు విద్యార్థులు




**నంగునూరు, ఆగస్టు 30, (జనం సాక్షి)**
సిద్ధిపేట జిల్లా రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన కథలు జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీలో బహుమతులకు ఎంపికయ్యాయి. ఖమ్మం పట్టణానికి చెందిన వురిమళ్ళ ఫౌండేషన్ సప్తమ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జాతీయ స్థాయిలో వురిమళ్ళ శ్రీరాములు స్మారక కథల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలకు ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి, దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులు తాము రాసిన తెలుగు కథలను పంపించారు. పోటీకి వచ్చిన 350 కథలను పరిశీలించిన న్యాయనిర్ణేతలు వీటిలో నుంచి 30 కథలను బహుమతికి ఎంపిక చేశారు. బహుమతి పొందిన కథలను వురిమళ్ళ ఫౌండేషన్ పుస్తకంగా ముద్రిం చింది. ఈ పోటీలలో నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి జి.హేమలత రాసిన అంతు చిక్కిన వింత రోగం కథ, తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఆర్.మేఘన రాసిన పారిశుద్ధ్య కార్మికులు కథ బహుమతికి ఎంపిక అ య్యాయి. బహుమతి పొందిన విద్యార్థులకు ఈనెల 24వ తేదీన ఖమ్మంలో జరిగిన వురిమళ్ళ ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవంలో బహుమతులు అందించారు. బహుమతులతో పాటు బహుమతి పొందిన కథలను ప్రచురించిన పుస్తకాలను అందించారు. దీంట్లో భాగంగానే వురిమళ్ళ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద చేతుల మీదుగా నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, ముద్రిత కథా సంకలనాన్ని రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.హేమలత, ఆర్.మేఘన అందుకున్నారు. ఈ సందర్భంగా రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో కథల పోటీలో బహుమతి పొందిన విద్యార్థులు జి.హేమలత, ఆర్.మేఘన లతో పాటు వీరికి కథా రచనలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు ఎస్. లలితను శనివారం గెజిటెడ్ ప్రధానోపాధ్యా యుడు టి.కనకయ్య, ఉపాధ్యాయులు, బీరకాయల తిరుపతి, శ్రీనివాసరెడ్డి, సతీశ్ కుమార్, ఖాదర్ బాబా బాలాంజనేయులు, శంకర్, కృష్ణ, జ్యోతి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ రాజేశ్వరి, తల్లిదండ్రులు అభినందించారు.

# అధిక వర్షాలతో పాడైన పంటలు





**న్యాల్ కల్, ఆగస్టు 30, (జనం సాక్షి) :**
అత్యధిక వర్షాలతో అధికంగా నష్టపోయిన పలు పంటలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓ, పలువురి రైతులతో కలిసి మండలంలోని రేజింతల్ గ్రామంలో అధికంగా దెబ్బతిన్న పత్తి, పెసర, మినుము, సోయా, తదితర పంటలను పరిశీలించారు. అధిక వర్షాలతో పాటు మామిడి వాగు వరద ఉధృతి అధికమవడంతో పంటలకు అధికంగా నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వ్యవసాయ అధికారికి వివరించారు. దెబ్బతిన్న పలు పంటల వివరాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. అధిక వర్షాలతో మండలంలో 30 శాతానికి పైగా దెబ్బతిన్న పంటల వివరాలను ఏఈఓ ల దృష్టికి తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



**రాయికోడు,ఆగస్టు30,(జనం సాక్షి)**
విద్యార్థిని విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జి అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన రాయికోడు లోని తెలంగాణ మోడల్ పాఠశాలలో డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్నపాటిల్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, తాసిల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీవో షరీఫ్,పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిదే బాధ్యత ఉపాధ్యాయులే నన్నారు తాను కూడా రాయికోడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని న్యాయవాదిగా, ఎంపీపీగా, జడ్పిటిసిగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కొనసాగుతున్న నన్నారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉత్తములుగా ఎద గాలని ఆయన సూచించారు. మంత్రి దామోదర్ రాజ నర్సింహ సహకారంతో పాఠశాలకు కావల సిన మౌలిక వసతులు 80 శాతం ఏర్పా టైనట్లు మరొక 20 శాతం త్వరలోనే ఏర్పాటు చేయానున్నట్లు చెప్పారు. విద్య వైద్యరంగంపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు స్పెషల్ ఆఫీసర్ జగదీష్ మాట్లాడుతూ లైబ్రరీ చైర్మన్ అంజయ్య తన సొంత డబ్బులతో మోడల్ స్కూల్ కు చెట్లను ఇప్పించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ మాజీ ఎంపిటీసీలు నెల్లూరు ఆగమయ్య మహంకాళి రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పా ండెంట్ కె పాండు నాయకులు డాక్టర్ వెం కటేష్ జీవితం ఒగ్గు శ్రీనివాస్ ప్రవీణ్ ఎం శివ కుమార్ సిద్దన్న సంతు పటేల్ ప్రజా ప్రతి నిధులు నాయకులు ఉపాధ్యాయులు విద్యా ర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సప్తపురి శనిఘాట్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు



**ఝరాసంగం,ఆగస్టు30(జనం సాక్షి):**
మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామ శివారులోని సప్తపురి శనిఘాట్ శనీశ్వర స్వామి వారిని శనివారం జహీరాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి దర్శించుకున్నారు. స్వామివారికి నల్ల బట్ట, తైలాభిషేకం, నవ ధాన్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జికి ఆలయ నిర్వాహకులు తీర్ధ ప్రసాదాలను అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు



**న్యాల్ కల్, ఆగస్టు 30, (జనం సాక్షి) :**
విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు దృష్టి సారించారు. మండల కేంద్రమైన న్యాల్ కల్ లో శు క్రవారం విద్యుత్ సిబ్బంది రఘునాథ్, అశోక్, తదితరులు విద్యుత్ సరఫరాకు అంతరాయం, ప్రమాదాలు జరక్కుండా మరమ్మత్తులు చేపట్టారు. గ్రామంలోని కల్వర్టు సమీపాన గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల ఆవరణ చుట్టూ పేరుకుపోయిన ముళ్ళ పొదలను తొలగించి మెరుగు పరిచారు. లో.. ఓల్టేజ్ తో తరచుగా సరఫరాకు అంతరాయం కలుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి మరో ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలన



**పాపన్నపేట,ఆగస్టు 30 (జనంసాక్షి):**
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపుకు గురైన వరి పంటలను వ్యవసాయ శాఖ సహాయ సంచాల కురాలు విజయ నిర్మల, మండల వ్యవసాయ అధికారి నాగమాధురి తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆరేపల్లి,ఎల్లాపూర్ గ్రామాల్లో నీరు నిల్వ ఉన్న పంట పొలాలను చూసి తగు జాగ్రత్తలు పాటించాలని అన్నదాత లకు సూచించారు. ఈసందర్బంగా ఏఈవోలు జనార్ధన్,అభిలాష్,ఆసిఫ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,శ్రీనాథ్ రావు తదితరులు ఉన్నారు.

# చాకరిమెట్లలో భక్తజనుల పూజలు



**శివ్వంపేట ఆగస్ట్ 30 జనంసాక్షి:**
శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి స్వామివారినీ వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శనివారం దేవాలయంలో స్వామివారికీ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రముఖులు, అర్చకులు ఆంజనేయస్వామి వారికీ అభిషేకం, అర్చన, మన్యాసుక్త పారాయణం, బిల్వ దళర్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేపట్టారు. కొంత మంది భక్తులు సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దంపతుల వారీగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించి, వారి మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత రామ మందిరంలో స్వామివారి దర్శించుకొని భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఆర్ఐ కిషన్ దంపతులు, దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, పూజారులు శాస్త్రుల దేవాదత్తు శర్మ, దేవి ప్రసాద్ శర్మ, సిబ్బందితో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉన్నారు.

# రహదారికీ .. మరమ్మతులు



**పాపన్నపేట, ఆగస్టు 30 (జనంసాక్షి) :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నార్సింగి - పెద్దశంకరం పేట ప్రధాన రహదారిలో నార్సింగి గ్రామ సరిహద్దు దారిలో పేద్ద గుంత ఏర్పడింది. దీంతో అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం అ దారి లో మరమ్మతులు చేశారు. సంబంధిత శాఖ అధికారులు వేగంగా స్పందించి ఈ దారి పునరుద్ధరణ చేసి రాకపోకలకు ప్రయాణం సులభతరం చేశారు. ఈసందర్బంగా ఆర్ అండ్ బీ ఏఈ రవికుమార్ ఉన్నారు.






# తూప్రాన్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**తూప్రాన్ ఆగస్టు 30 (జనం సాక్షి)::**
ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి అయిన స్వర్గీయ హీరాబెన్ మోడీ గారిపైన రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను తూప్రాన్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. ఈ వ్యాఖ్యలను ఉపసంహరిం చుకొని రాహుల్ గాంధీ క్షమాపణ తెలుపాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్త్రీలను అవమానపరచడం భారతీయ సంస్కృతి కాదని నిజమైన భారతీయులైతే ఈ రకమైన వ్యాఖ్యలు చేయరని తక్షణమే తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రాహుల్ గాంధీ క్షమాపణలు తెలపాలని తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమన్నగరి జానకిరామ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు తాటి విట్టల్ ,స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్ సంకే యాదగిరి ,మాజీ అధ్యక్షుడు రామునిగారి మహేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు రాసిమల్ల వెంకట్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు వంగలి నవీన్, మాజీ అధ్యక్షుడు సిద్ధిరాములు యాదవ్ ,రావెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు ఫార్మసీలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**నర్సాపూర్ ఆగస్టు 30 (జనం సాక్షి)**
నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో శనివారం వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక చవితి నిమజ్జనోత్సవ సంబ రాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలు అంబరాన్ని అంటాయి మూడు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడు నిమజ్జనోత్సవ వేడుకల్లో ఫార్మసీ విష్ణు ఫార్మసీ కళాశాల విద్యార్థుల ఆటపాటల మధ్యన భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉల్లాసంగా ఉత్సాహంగా వినాయక నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రమేష్, మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించే విధంగా ఉండాలని ఎన్నో మంచి విషయాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ఇన్చార్జ్ వి వెంకటేష్, అఖిల, కళాశాల అధ్యాపకులు డాక్టర్ వనిత,డాక్టర్ మురళి, సూర్యం,సాయి కృప, రాజ్ కొండల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవసేన రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు

**మానవపాడు, ఆగస్టు 30 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని,శనివారం ఆంజనేయస్వామి గుడి దగ్గర ఏర్పాటుచేసిన గణనాధునికి ఇదే గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ దేవసేనారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వారి కుమారుడు దినేష్ కుమార్ రెడ్డి నిత్య దంపతులు విఘ్నేశ్వరునికి పూలమాలలు వేసి అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో రిటైర్డ్ వీఆర్వో బివీ సుబ్బారెడ్డి,తులశమ్మ, నాని, హేమలత ,నీలిమ, దీప,బిట్టు మిట్టు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం రిటైర్డ్ లెక్చరర్ దేవసేనారెడ్డి మాట్లాడుతూ.. గణనాధుని కృప వల్ల విఘ్నాలు తొలగి గ్రామస్తులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 30 (జనం సాక్షి)**
జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి కాలువ భూసేకరణ పనులను వేగవంతంగా ఎటువంటి ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయబడినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీలకు అనుగుణంగా మంజూరైన చెక్కులను



పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని అన్నారు. రైతులకు బకాయిలేని విధంగా మొత్తం పరిహారం చెల్లింపులు పూర్తిచేయాలని ఆదేశించారు. చెక్కులు స్వీకరించేందుకు నిరాకరించిన రైతులను ఒప్పించి,ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, భూసేకరణను వేగవంతం చేయడానికి రెవెన్యూ,ఇరిగేషన్ శాఖలు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఇరిగేషన్ ఎస్.ఈ రహీముద్దీన్, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు,గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పనులను తరితంగా పూర్తి చేయాలి

**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్ ఆగస్టు 30 (జనం సాక్షి):**
పంచాయతీ సెక్రటరీలు ఎన్నికలకు సంబంధించిన పనులు ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని జై చంద్ర రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశం లో ఆయన మాట్లాడారు. ఇటీవల కృష్ణ భారీ వర్షాలకు అధికారులు గ్రామం ఎలాంటి సమస్యలుతలెత్తకుండా పనిచేశారని అభినందించారు. గ్రామాలలో శానిటేషన్ ప్రోగ్రాం సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు పరిసరాలు పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని



తెలిపారు. దెబ్బతిన్న రోడ్లను ఏఈ గారి సహాయంతో సరిచేయడానికి సూచనలు చేశారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు ఇండ్లు విద్యుత్ తీగలు సకాలంలో స్పందించి అందించినందుకు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రెడ్డి ఆర్ఐ పాల్గొన్నారు.

# జెండా గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం

**చిన్న శంకరంపేట ఆగస్టు 30, ( జనం సాక్షి)**
చిన్న శంకరంపేట మండలం లోని గజగట్లపల్లి గ్రామంలో జండా యూత్ ఆధ్వర్యంలో జండా గణేష్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఆస్ట్రేలియాలో విద్య అవకాశాలపై అవగాహన




**నర్సాపూర్ ఆగస్టు 30 (జనం సాక్షి)**
నర్సాపూర్ పట్టణ సమీపంలో ని బివిఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో ఆస్ట్రేలియా లో ఉన్నత విద్యా అవకాశాలపై ఆస్ట్రేలియా దేశానికి చెందిన ప్రొఫెసర్ బెన్ అరాచీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ బెన్ అరాచి మాట్లాడుతూ ఎంబీఏ అగ్రి బిజినెస్ మాస్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ అగ్రికల్చర్ బిజినెస్ వ్యవసాయ వ్యాపారం ఆర్థిక శాస్త్రంపై ప్రపంచ సరళీకరణ లు ఎలా ఉంటాయో అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అదేవిధంగా ఆస్ట్రేలియా లోని లీడర్స్ ఇన్స్టిట్యూట్ లో ఉన్నత విద్య ఉద్యోగ వేతనాల ప్యాకేజీ భారత విద్యార్థులకు మేనేజ్మెంట్ కోర్సులు ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ రీసెర్చ్ డిన్ డాక్టర్ ఎడ్ల రాజు ప్రణీత నాగేశ్వరరావు శ్రీనివాసరావు మేనేజర్ బాపిరాజు టివిఎన్ సురేష్ వివిధ విభాగాల అధిపతులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యువజన విభాగం కార్యనిర్వహక అధ్యక్షుడిగా రామంచ పర్శరామ్



**బెజ్జంకి, ఆగస్టు 30 (జనం సాక్షి):**
మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన విభాగం కార్యనిర్వహక అధ్యక్షుడిగా రామంచ పర్శరామ్‌ను నియమించారు. నియామక పత్రాన్ని మానకొండూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగర వేయాలని రసమయి బాలకిషన్ పిలుపుని చ్చారు. నూతనంగా నియామకం అయిన పర్శరాములు ను అభినందించారు. పర్శరామ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింది శ్రీనివాస్ గుప్తా,పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్,సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,యూత్ అధ్యక్షులు మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం తిరుపతి, నాయకులు గజ్జెల రాజు,పొట్లపల్లి శివకృష్ణ, లింగాల వెంకటేష్,కొమ్మరాజుల అశోక్, లింగాల దిలీప్,లింగాల జితేందర్,బర్ల శ్రీధర్, మైల సాయి కృష్ణ, బోనగిరి శరత్, కార్తీక్, రాధారం సాయి,లింగాల శ్రీకాంత్,మంకాలి రాజు, కమూటమ్ కార్తీక్, లింగాల విజయ్, కొండా నిఖిల్,బొమ్మిడి సాయివర్ధన్,బోనగిరి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపాలి



**ఊర్కొండ, ఆగష్టు 30 (జనం సాక్షి)**
రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృశ్య మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఓటర్ల ము సాయిదా జాబితాను ప్రదర్శించామని జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా గ్రామ పంచాయతీల వద్ద ప్రదర్శించామని, పోలింగ్ కేంద్రాల వివరాలను సాహితం తెలిపామన్నారు. ఈ సమావేశంలో ఓటర్ జాబితా పై వివిధ పార్టీ నాయకులకు పలు సూచనలు, సలహాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు ద్యావ వీరా రెడ్డి, బీజేపీ అధ్యక్షులు రాజేందర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పరుశరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం**
**- ఏదుల ఎంపీడీఓ రఘు రాములు**



**రేవల్లి, ఆగష్టు 30 (జనంసాక్షి)**
ఏదుల మండల ఎంపీడీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలకు సంబందించిన మండల ప్రతినిధులతో అఖిల పక్ష సమావేశాన్ని ఏదుల మండల ఎంపీడీఓ రఘు రాములు సమావేశం నిర్వహించారు. 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎలెక్షన్స్ -2025 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో తేదీ 28/8/2025 రోజు పబ్లిష్ చేసిన ముసాయిదా ఓటర్ లిస్ట్, పోలింగ్ బూతులపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే తేది: 28/8/2025 నుండి 30/8/2025 వరకు స్వీకరించుటకు, మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అందరు సహకరించుటకు అని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.

**గుర్తుతెలియని ఓటర్లు.."ఓటర్ జాబితాలో ఉన్నారు"..!**
**తొలగించాలని అధికార, విపక్ష పార్టీ శ్రేణుల వినతి**
**న్యాల్ కల్, ఆగస్టు 30, (జనం సాక్షి) :**
మండలంలోని ఆయా గ్రామాల్లో గుర్తుతెలియని ఓటర్లు.. ఓటరు జాబితాలో ఉన్నారని, వారిని గుర్తించి జాబితాలోంచి తొలగించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని మండలంలోని అధికార, విపక్ష పార్టీలకు చెందిన పార్టీ శ్రేణులు స్పష్టం చేశారు.



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశం మేరకు శనివారం న్యాల్ కల్ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో.. "అధికార విపక్ష పార్టీలతో".. ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో.. న్యాల్ కల్, డప్పుర్, ముంగి, మామిడిగి, రత్నాపూర్, వడ్డీ, శంషాల్లాపూర్, గణేష్ పూర్, హుస్సేన్ నగర్, తదితర గ్రామాల్లో గుర్తుతెలియని ఓటర్లు.. ఓటర్ జాబితాలో ఉన్నారని, వారిని గుర్తించి ఓటరు జాబితాలోంచి తొలగించాలని ఎంపీడీఓ కు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనల మేరకు ఓటర్లను తొలగించడం, నమోదు చేసుకోవడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, ఐతే వార్డుల వారీగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని ఎంపీడీఓ అధికార, విపక్ష పార్టీ శ్రేణులకు వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీఓ సౌజన్య, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు ఎం.రవీందర్, గంగ్వార్ మల్లేష్, సిద్ది లింగయ్య స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, నాగిశెట్టి, సతీష్ కుమార్, రాజు పాటిల్, విజయ్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

**తప్పుల తడకగా ఓటరు లిస్టు : అఖిలపక్షం**
**బెజ్జంకి,ఆగస్టు30,(జనం సాక్షి):** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో అన్ని పార్టీల మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు తయారు చేసిన ఓటర్ లిస్టులో అనేక తప్పులు ఉన్నాయి అని గుర్తించా మని అన్నారు. అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ బెజ్జంకి మండలంలో అనేక గ్రామాల్లో ఒకే కుటుంబానికి చెందిన వారిని వేరువేరు వార్డులలో పేర్లు నమోదు అయ్యాయని వాటిని తక్షణమే సవరించి సక్రమంగా ఓటర్ లిస్టు తయారు చేయాలని డిమాండ్ చేశారు.ఐదు ఆరు సంవత్సరాలు క్రితం చనిపోయిన వారి పేర్లు కూడా ఓటర్ లిస్టులో ఇంకా ఉన్నాయి అని చనిపోయిన వారిని ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.గుండారం గ్రామానికి చెందిన ఒకరిద్దరు ఓటర్లను పేరు కంజంద గ్రామంలో చేర్చారు ఇవి కూడా సరి చేయాలి అని అన్నారు. అలాగే కొన్ని గ్రామాలలో వలస కూలీలను అక్రమంగా ఓటర్ లిస్టులో చేర్చారు వారిని వెంటనే ఓటర్ లిస్ట్ నుండి విడుదల చేయాలని అఖిలపక్ష పార్టీల తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మైపాల్ రెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,బిజెపి నాయ కులు సాన వేణు,బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్ దీటిరాజు, మొండయ్య,సిపిఐ నాయకులు వెంకట్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



**ఓటరు తుది జాబితాపై అఖిలపక్ష సమావేశం**
**- పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు**
**- గోపాల్ పేట ఎంపీడీవో భవాని**



**రేవల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి)**
గోపాలపేట ఎంపీడీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలకు సంబందించిన మండల ప్రతినిధులతో అఖిల పక్ష సమావేశాన్ని గోపాల్ పేట్ మండల ఎంపీడీఓ భవాని సమావేశం నిర్వహించారు. 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎలెక్షన్స్ -2025 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో తేదీ 28/8/2025 రోజు పబ్లిష్ చేసిన ముసాయిదా ఓటర్ లిస్ట్, పోలింగ్ బూతులపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే తేది: 28/8/2025 నుండి 30/8/2025 వరకు స్వీకరించుటకు, మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అందరు సహకరించుటకు అని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించబడింది. అందుకు ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఓటరు జాబితాలో చూసుకుని అభ్యంతరాలు ఉంటే వెల్లడిస్తామని అన్నారు.

**ఓటర్ జాబితాపై ఫిర్యాదుల స్వీకరణ**



**మాగనూర్(జనం సాక్షి)**
మాగనూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా ఓటరు జాబితాపై అభ్యంతరాలను శనివారం ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ అభ్యంత రాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబి తాను వెల్లడిస్తామని తెలిపారు. 31వ తేదీ జరిగే సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపవచ్చని తెలిపారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావే శంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప ,అఖిలపక్ష పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, శివరాంరెడ్డి, శంకర్ లింగం, ఎల్లారెడ్డి, వాకిటి శ్రీనివాస్, అశోక్ గౌడ్, పుంజనూర్ ఆంజనేయులు, రవీందర్, పల్లె మారెప్ప అశోక్ గౌడ్ భరత్ కుమార్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావుని కలిసిన అశోక్ సాదుల

**శివ్వంపేట ఆగస్ట్ 30 జనంసాక్షి :**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును ఇటీవల మెదక్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన అశోక్ సాదుల శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆర్ఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా అశోక్ సాదుల మాట్లాడుతూ తనను భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ లకు సాధుల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు నీవంతు కృషి చేయాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని ఆయన సూచించారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి




**నిజాంపేట్ ఆగస్టు 30 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండలంలోనెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మండల తాసిల్దార్ నాగజ్యోతికి వినతి పత్రం సమర్పించారు వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు మరమ్మత్తులు మంజూరు చేయాలని పంటలు వరి పంట ,పత్తి ,పెసలు, దెబ్బతిన్న పంటలను రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు కూలిపోయిన ఇల్లు ప్రభుత్వం వీరికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కాన్సిల్ మెంబర్ అంజి, హనుమన్లు,బీజే వైఎం కో కన్వీనర్ సాయి, బిజెపి నాయకులు వడ్ల శివ, పుండరీకం, రవీందర్ రెడ్డి, గోపాల్, అజయ్, కృష్ణ ,పోసేటి, సచిన్ రవి నరసింహులు కిష్టయ్య, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని రూపుమాపాలి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 30 (జనం సాక్షి) :** సమాజం నుంచి అంటరానితనాన్ని పూర్తిగా రూపుమాపాలని చిన్నశంకరంపేట తహశీల్దార్ మాలతి అన్నారు. శనివారం మండలంలోని చందాపూర్ గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు కులమత భేదాలు లేకుండా కలిసి మెలిసి ఉండాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే పోలీస్ స్టేషన్లకు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. ఎస్సై నారాయణ గౌడ్, గ్రామ ప్రత్యేక అధికారి ఏలియా, కార్యదర్శి సంతోష్, ఆర్ఐ వినయ్ కుమార్ , జంగా రాయి ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్లు సిద్ధిరాములు శ్రీనివాస్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల సంరక్షణలో సమస్యలు, వారి పోషకులపై ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 30(జనం సాక్షి)**



వయోవృద్ధుల సంరక్షణలో సమస్యలు తలెత్తితే చట్టపరంగా వారి పోషకులపై చర్యలు చేపట్టేందుకు దరఖాస్తులు, అభ్యర్థనలు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం ప్రకారం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, దత్తత తల్లిదండ్రులు, వయోవృద్ధులు తమ పిల్లలు లేదా చట్టబద్ధమైన సంరక్షకుల నుండి పోషణ కోరే హక్కు కలిగి ఉంటారని,వృద్ధాప్యంలో వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా పిల్లలు,సంబంధితులు తమ తల్లిదండ్రులు, వృద్ధులను పోషించే పూర్తి బాధ్యత వారి పిల్లలదే అన్నారు.వృద్ధాప్య తల్లిదండ్రుల పోషణకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని,ఆన్లైన్ ద్వారా దాఖలయ్యే మెయింటెనెన్స్ ఫిర్యాదులను ట్రిబ్యునల్ ద్వారా 90 నుండి 120 రోజుల్లో పరిష్కరించబడతాయని తెలిపారు. పిల్లలు తమ వృద్ధాప్య తల్లిదండ్రులకు ఆహారం, నివాసం, వైద్య ఖర్చుల కోసం నెలకు గరిష్టంగా రూ. 10,000/- వరకు భృతి అందించాల్సి ఉంటుందని, నిబంధనలను పాటించకపోతే మూడు నెలలు జైలు శిక్ష లేదా రూ. 5000/- జరిమానా లేదా రెండు విధించబడవచ్చున్నారు. అలాగే వృద్ధుల పోషణ కోసం బదిలీ చేసిన ఆస్తిని షరతులు పాటించనపుడు ఆస్తి బదిలీ రద్దు చేయబడుతుందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులను పోషించడం తమ కర్తవ్యంగా భావించాలని అన్నారు. నిర్లక్ష్యానికి గురైన వయోవృద్ధుల ఆస్తి దస్తావేజు రద్దు కోసం రెవెన్యూ డివిజనల్ అధికారికి,ఆస్తి నుండి తొలగింపు గురించి కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తుదారులు తమ ఫిర్యాదులను TSCMMS (Telangana Case Management & Monitoring System) పోర్టల్‌లో మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని రసీదు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల హక్కుల పరిరక్షణ కోసం ఈ అవకాశాన్ని వృద్ధులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నేరుగా అందజేసే దరఖాస్తులు స్వీకరించబడవని, పరిగణలోకి రావని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. క్రింది స్థాయి నుంచి యూనివర్సిటీ విద్య వరకు విద్యా వ్యవస్థను పటిష్ట పరచడానికి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యను ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యత మైన విద్యను అందిస్తామన్నారు. విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నాయకులు సంపత్ కుమార్, బాలయ్య, శ్రీనివాస్ నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నిమజ్జనానికి బయలుదేరిన చిన్నారులు..

- జై బోలో గణేష్ మహారాజ్ కి జై, గణపతి బప్పా మోరియా

**జడ్చర్ల, ఆగస్టు 30 (జనం సాక్షి):**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటకు చెందిన చిన్నారులు గోనెల హర్షిత్ రానా, చైత్ర లు తమ ఇంట్లో ప్రతిష్టించిన గణనాథుని శనివారం నిమజ్జనం చేశారు. మూడు రోజులుగా తమ ఇంట్లో పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం చేసేందుకు జై బోలో గణేష్ మహారాజ్ కి జై, గణపతి బప్పా మోరియా అంటూ చిన్నారులు ఆనందోత్సవాల మధ్య ఆటపాటలతో గణనాథుని నిమజ్జనానికి తీసుకెళ్లారు. చిన్నారులు గణపయ్యను భక్తితో మూడు రోజులు పూజించి అవధులు లేని ఆనందంతో ఘనంగా నిమజ్జనం చేశారు.



## పేదవాడి ఆత్మగౌరవ ప్రతీక రేషన్ కార్డు



- జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్

**మానవపాడు, ఆగస్టు 30 (జనం సాక్షి)**

అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ..సన్నబియ్యం ఇచ్చినాం, రైతుకు రుణమాఫీ చేసినాం, రైతు భరోసా ఇచ్చినాం, సన్నధాన్యానికి బోనస్ ఇచ్చినాం, ఆడబిడ్డలకు ఆర్టీసీలో ప్రయాణాన్ని ఉచితంగా అందించినం, పేదల ఇళ్లకు ఉచిత కరెంటు ఇచ్చినాం, లెక్కకు మిక్కిలిగా సంక్షేమం చేసినం.. అది ఇందిరమ్మ రాజ్యంలో మాత్రమే సాధ్యం అని మరోసారి రుజువు తెలంగాణ ప్రభుత్వం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీలేని రుణాలను అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కోటిమంది మహిళలనుకోటీశ్వరులనుచేయటమే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రుణాలను తీసుకున్నవారికి నచ్చినా విధంగా ఎవ్వరి కాలమీద వారు కష్టపడి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు,మరియు సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్లను, పెట్రోల్ బంకులను, స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్, కోళ్ల పెంపకం, పాల డైరీల ఏర్పాటుకు మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తామని అన్నారు. వెనుకబడిన మహిళలకు చేయూతగా ఉచిత ఆర్టీసీ ప్రయాణంలో పాటు ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ,ఆర్ఐ గురు రాజ్, కాంగ్రెస్ నాయకులు హుస్సేన్ పీర్, గాండ్ల రమేష్, తేజ గౌడ్,అబ్దుల్ రహమాన్,జగ్గల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం

- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 30(జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఏ.ఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన వి.వెంకటేశ్వర్ రెడ్డిను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాలను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతుల తోనే పోలీసులకు గుర్తింపుతో పాటు, విధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.




## పౌరహక్కుల దినోత్సవంలో మండల అధికారులు



**చిన్నంబావి ఆగస్టు 30 జనం సాక్షి**

మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో శనివారం ఉదయం పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రాములు మాట్లాడుతూ మీ గ్రామంలో ఇంకా ఎవరైనా అంటరానితపాటించిన, దేవాలయం లోకి ప్రవేశం నిషేదించిన, హోటల్లలో రెండు గ్లాసుల పద్దతి పాటించిన మా రెవెన్యూ కార్యాలయంలో పిర్యాదు చేస్తే చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ గిర్దావరి రాములు, కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ దళిత యువత, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**రాయపురం లో పౌరహక్కుల దినోత్సవం**

**గట్టు,ఆగస్టు 30 (జనం సాక్షి)**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ మొగులయ్య అన్నారు. రాయపురం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి




చేయాలన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు ,ఎస్సై కె.టి. మల్లేష్, రెవెన్యూ అధికారులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**పౌర హక్కులకు భంగం కలిగించొద్దు**

**అల్లాదుర్గం ఆగస్ట్ 30 (జనంసాక్షి ) :** సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని తహశీల్దార్ మల్లయ్య ,ఎస్సై శంకర్ లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బహిరన్ దిబ్బలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ పౌర హక్కులపై అవగాహన కల్పించారు. కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు ,వర్గాల వారు సోదరభావంతో మెలగాలన్నారు. ఏ,ఎస్సై,గాలయ్య ,పంచాయతీ కార్యదర్శి స్వరూప,ఫీల్డ్ అసిస్టెంట్ శివానందం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బోధన అభ్యసన సామాగ్రి ద్వారా ప్రదర్శించిన ఉపాధ్యాయులు







**- డీఈఓ ప్రవీణ్ కుమార్**

**రాజాపూర్, ఆగస్టు 30 (జనంసాక్షి) :** పాఠశాలలో బోధన అభ్యసన సామాగ్రి(టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) క్లాస్ రూమ్‌లో ప్రదర్శిస్తూ పాఠాలు బోధిస్తే, విద్యార్థులు శ్రద్ధగా వింటూ చదవడం, రాయడం సులభంగా నేర్చుకుంటా రని డీఈఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి మేళా నిర్వహించిన వివిధ ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు. ఈ సంద ర్భంగా డీఈఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరికైనా వినడం కంటే చూస్తూ వినడం ఎక్కువ కాలం గుర్తుంటుందని అన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఈ టీఎల్ఎం విద్యా విధానం అమలు చేయాలని సూచించారు. మండల పరిధిలోని 31 పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి చేసిన బోధనా అభ్యసన సామాగ్రి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ సుధాకర్, జడ్చర్ల ఎంఈఓ మంజూల, రంగారెడ్డిగూడ ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామి రెడ్డి, రాజాపూర్ ప్రధానోపా ధ్యాయుడు ఇబ్రహీం, పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు గోపీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థు లు పాల్గొన్నారు. ఉత్తమ బోధన అభ్యసన సామా గ్రి ప్రదర్శించిన మూడు పాఠశాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు.

**తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి మార్గం**

**- డీఈవో రమేష్ కుమార్**

**అచ్చంపేట ఆగస్టు 30 జనం సాక్షి:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో జరిగిన టిఎల్ఎం మేళాలను జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆసక్తి, వినూత్న ఆలోచనలు పెరుగుతున్నాయని తెలిపారు. పాఠ్య విషయాలను స్పష్టంగా, సరళంగా అర్థమయ్యేలా చెయ్యడంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విధిగా వినియోగిం చాలని ఆయన సూచించారు. ఈ మేళాలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ప్రదర్శనలను డీఈవో రమేష్ కుమార్ వాటిని పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అలాగే, ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, "ప్రతి తరగతిలో ఈ సామగ్రిని వినియోగించి, బోధనను సజీవంగా మార్చాలి" అని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీవన్ కుమార్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



**తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగిస్తూ బోధనలను కొనసాగించాలి**

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 30 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ తెలకపల్లి మండలంలోని చిన్న ముద్దునూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి ఏ రమేష్ కుమార్, మండల విద్యా ధికారి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠ శాలలోని పలు అంశాలను డిఇఓ స్వయంగా పరిశీ లించారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో అక్ష రాలు, పదాలు చదివించారు. ఆపై తరగతి తరగతులను సందర్శించి, విద్యార్థులకు పాఠాలు బోధించి, పాఠ్యా ంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయా వగహన పరీక్షి ంచారు. స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించా లని ఆకాంక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలోనే తరగతిగదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా బోధనలు కొనసాగించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్ బుక్స్, యూనిఫాంలు నీకు చేరాయా అని అడిగి తెలుసుకున్నారు.

# విపత్తు సమయంలో తండాలు గుర్తుకు రావా ?


**వరద నీటిలో మునిగిపోయిన దుప్ సింగ్ తండాను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి**

**గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (జనం సాక్షి):** వరద నీటిలో మునిగిపోయిన దూప్ సింగ్ తండా ను గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ శనివారం పర్యటించి జలదిగ్బంధంలో మునిగిపోయినా గిరిజన తాండల నష్టాలను,వారి పరిస్థితులను తెలుసుకున్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దూప్ సింగ్ తండాలో పూరి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారి గుడిసెల్లో నీరు ప్రవహించడంతో పూర్తిగా నష్టం జరిగింది,ఇండ్లలో నీళ్లు వెళ్లడంతో నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి,బియ్యం, పప్పులు గోధుమలు,వ్యవసాయ పంట పొలానికి కోసం తెచ్చుకున్న మందులు యూరియా, నీళ్లలో తడిసి కొట్టుకుపోవడం,పశు వులు బర్రెలు నీళ్లలో కొట్టుకపోవడం వరి పంట పొలాలు,చెరుకు పొలాలు పూర్తిగా వరదల్లో కొట్టుకపోవడంతో తాండ గిరిజనులుకు తీవ్రంగా నష్టం వాటిలిందని అన్నారు.కరెంటు ట్రాన్స్ఫార్మర్లు కరెంటు స్తంభాలు విద్యుత్ వైర్లు భారీగా తెగిపోవడంతో నాలుగు రోజులుగా కరెంటు లేకపోవడంతో నీళ్లు లేక వంటలు చేసుకోలేక ఆకలితో అలమటిస్తున్నారు.వారిని అన్ని విధాలా నష్టం జరిగిన ప్రతి గిరిజన కుటుంబానికి 25 లక్షల రూపాయలు ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా గుడిసెలు కూలిపోయిన వారికి ప్రభుత్వపరంగా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల కోసం అక్కడ వైద్య శిబిరం ఏర్పాటుచేసి తక్షణమే వారికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. ఓట్లపుడే గిరిజన తండాలు గుర్తుకొస్తాయా?ఇలాంటి విపత్తు సమయంలో తండాలు గుర్తుకు రావా!! అని వారు అన్నారు. గిరిజనులు ఓట్లు వేయడానికి పనికి వస్తారా అని అన్నారు బంజారా గిరిజన సంఘుల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్, సంగారెడ్డి స్టార్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ హరినాయక్,మెదక్ నియోజకవర్గ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీను నాయక్, స్వామి నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివా నాయక్, కిషన్ నాయక్,మంగ్య నాయక్,ఫూల్య నాయక్,రమేష్ నాయక్,రంజిత్ నాయక్ ,బాబు నాయక్,శీను నాయక్,రవి నాయక్,మంగ్య నాయక్ ,గణేష్ నాయక్ ,కుమార్ నాయక్,శేఖర్ నాయక్,రఘు,తదితరులు పాల్గొన్నారు.

# పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలి : తాసిల్దార్




**మహమ్మదాబాద్ /గండిడ్, ఆగస్టు 30 (జనంసాక్షి) :** పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలని మహమ్మదాబాద్ తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలో మొకర్లబాద్ గ్రామంలో పౌరుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాబోయే ఎన్నికల్లో ఓటు హర్వత కలిగిన ప్రతి యువతి యువకులు తమ ఓటు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**-సిజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

విషజ్వరాలతో ఎంతోమంది ఆస్పత్రులకు వెళ్తున్నారని తీవ్ర అనారోగ్యం పాల్పడుతున్నారని గ్రహించారు. అందుకు ఆరోగ్యశాఖ సూచనలు సలహాలు పాటించాలని తెలిపారు. గ్రామంలో వయసుకు తగిన బరువు లేని పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. లేకుంటే జిల్లా ఆస్పత్రులలో చికిత్స చేసుకునేందుకు వారిని పంపించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.

పాఠశాల ఆవరణలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మొక్కలు నాటే బాధ్యత మహిళలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ విద్యసాగర్ రెడ్డి,ఆర్ఐ హైమద్,లక్ష్మయ్య,గ్రామ పెద్దలు మహిళలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనకు ముందస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 30 (జనం సాక్షి):**
సెప్టెంబర్ 3వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా ముసాపేట గ్రామం పరిధిలో గల ఫార్మా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2వ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటనను దృష్టిలో ఉంచుకొని, జిల్లా ఎస్పీ డి. జానకి, ఈ రోజు పర్యటన స్థలాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవరకద్ర మధుసూదన్ రెడ్డి కలిసి బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సౌకర్యాలపై సమగ్ర ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మూసపేట ఎస్సై వేణుతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి సమావేశం నిర్వహించిన సీఐ రామ్ లాల్



**మక్తల్, ఆగస్టు 30 (జనంసాక్షి)**
రానున్న మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా శనివారం మక్తల్ పోలీస్ స్టేషన్లో సీఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మిలాద్ ఉన్ నబి పండగ ర్యాలీ నీ సెప్టెంబర్ 09 తేదీన నిర్వహించడం జరుగుతుందని ముస్లిం పెద్దలు తెలిపారు. అందుకు సిఐ మిలాద్-ఉన్-నబి ర్యాలీకి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరూ శాంతియుతంగా తమ పండుగలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**కౌడిపల్లి ఆగస్టు 30,(జనంసాక్షి)**



మలవిసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కౌడిపల్లి తునికి గ్రామానికి చెందిన చాకలి సత్తయ్య,తండ్రి అడివయ్య, సత్తయ్య కు ఇద్దరు భార్యలు పెద్ద భార్యకు ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు, మొదటి భార్య రెండో కుమారుడు అయిన చాకలి మల్లేశం, వయసు(28) వృత్తి చాకలి పని తేదీ 28, గురువారం రోజు రాత్రి అందాజ 10 గంటల సమయంలో ఇంట్లో మలవిసర్జనకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన మల్లేశం,ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు రాత్రంతా వెతక సాగారు. ఎంత వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో మరుసటి రోజు 29 శుక్రవారం నాడు రెండవ భార్య కుమారులైన శేఖర్, రాజు, లని పిలిపించి మల్లేశం,నిన్న రాత్రి మలవిసర్జనకు వెళ్ళొస్తానని తిరిగి రాలేదు.అండంతో కుటుంబ సభ్యులు మొత్తం అతని ఆచూకీ వెతిక సాగారు. శనివారం రోజు ఉదయం 10 గంటల సమయంలో తన రెండో భార్య కుమారులు శేఖర్, రాజు, కలిసి మల్లేశం ఆచూకీ వెతుకుతుండగా తునికి గ్రామ శివారులో గల గ్రామ చెరువులో అందాజా 9 గంటల 30 నిమిషాల సమయంలో మల్లేశం నీటి పైన తెలియాడుతూ కనిపించాడు. విషయం శేఖర్,రాజు,తన తండ్రి అయిన సత్తయ్య కు తెలియజేయడంతో అట్టి విషయం తెలుసుకున్న సత్తయ్య హుటా హుటిన చెరువు వద్దకు వచ్చి చూడడంతో మల్లేశం, శవం నీటిపై తేలియాడుతూ ఉందని పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సత్తయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇట్టి విషయంలో ఎవరిపైన ఎలాంటి అనుమానం లేదు అనడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రంజిత్ రెడ్డి, తెలిపారు.

# స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ వైపే ప్రజలు



### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటమి తప్పదు

### ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

**సంగారెడ్డి, ఆగస్టు 30 (జనం సాక్షి)**
వచ్చే స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. శనివారం మునిపల్లి మండలంలోని పోల్కంపల్లి శివారులో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో చేసిన అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. అడ్డగోలు మాటలతో, సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందంటే అది కేసీఆర్ నాయకత్వం లోని టిఆర్ఎస్ పార్టీతోనే అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆందోల్ నుంచి ప్రాతిథ్యం వహిస్తు దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యేగా , మంత్రిగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి కి ఆమడదూరంలో ఉన్నాయని విమర్శించారు. ప్రతి గ్రామంలో ఆనాడు సర్పంచులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ఇప్పటికి ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. మంత్రి అయిన తర్వాత ఒక్క ఊరికి కూడా దామోదర రాజనర్సింహ అభివృద్ధి నిధులు ఇవ్వకూడని డంపుయార్డ్ లు, ట్రాక్టర్లు దామోద హయాంలో నిరుపయోగం ఉన్నాయని ఆయన విమర్శించారు. చెంతనే సింగూరు జలాశయం ఉన్నా దాన్ని వినియోగంలోకి తీసుకొచ్చే ప్రణాళికలు చేయడంలో దామోదర్ రాజనర్సింహ విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఆందోల్ నియోజకవర్గాన్ని అడ్డం పెట్టుకొని ఆందోల్ ప్రజలతో గెలిచి కమిషన్లతో డబ్బులు సంపాదించడం మీద ఉన్న యావ ఆందోల్ ప్రజలపై దామోదర్ కు లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ఓడించి వారికి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు., ప్రజలు ఉపయోగించే ప్రతి ఓటు తప్పుడు హామీలు ఇచ్చి బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగే విధంగా ఉండాలని క్రాంతి కిరణ్ పిలుపు ఇచ్చారు. ఇప్పటికీ మెజార్టీ ప్రజలు అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలని మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీస్తున్న ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని సంకేతాన్ని కార్యకర్తలు, నాయకులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మండలంలోని నాయకులందరూ ఏకతాటిపై కలిసికట్టుగా పనిచేసి పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. చిన్నచిన్న విభేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి పార్టీ శ్రేయస్సు కోసం ప్రజల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు కేసీఆర్ నాయకత్వం కావాలని మరోసారి రుజువు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సీనియర్ నాయకులు సాయికుమార్, చెంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్ , నాయకులు శివశంకర్, రమేష్, విశ్వనాథ్, శ్రీనివాస్, శంకర్, విట్ఠల్, మాజీ ఎం పి టి సి వెంకటేష్ , భాస్కర్, పాండు తో పాటు వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన వ్యూహం

### మత్తు పదార్థాల రవాణా,విక్రయాలపై ఉక్కుపాదం

### డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు

### జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30(జనంసాక్షి):**
మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్, స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లొ శనివారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్య పరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది యువకులు మత్తు పదార్థాల వంటి హానికారకమైన మత్తు పానీయాల వల్ల యువకుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

